


## గురువన్నపేట లో అంగ రంగ వైభవంగా

# శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవం..



## రామ నామ స్మరణ...!! అంతా రామమయం..

**సిద్దిపేట పవర్ ప్రతినిధి:**

సిద్దిపేట జిల్లా కొమరవెల్లి మండలం గురున్నపేట గ్రామంలో కోదండ రామాలయంలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల కల్యాణం అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా జరిగింది. భక్తుల శ్రీరామ నామస్మరణతో ఆలయం మారుమ్రోగింది. శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు ప్రధాన అర్చకులు మహాదేవభట్ల ఆనంద్ కుమార్ శర్మ నిర్వాహణ కమిటీ ఆధ్వర్యంలో

అఖిలాండకోటి బ్రహ్మాండనాయుకుడైన శ్రీరాముడు, సీతమ్మల కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. మంగళవాయిద్యాలు, వేద మంత్రోచ్ఛరణలు, భక్తుల జయజయ ధ్వనాల మధ్య అభిజిత్ లగ్నంలో జానకీ మాత శిరస్సున శ్రీరామచంద్రమూర్తి జీలకర్ర బెల్లం ఉంచారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటల 5 నిమిషాలకు అమ్మవారి మెడలో స్వామివారు మాంగల్య ధారణ చేశారు.



రామయ్య పెళ్లిని తిలకించడానికి అధిక సంఖ్యలో భక్తుల తరలివచ్చారు.భక్తులు సీతారాముల పాదాలపై తలంబ్రాలు వేసి ఆశీర్వాదాలు పొందారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భవాని రామలింగేశ్వర ఆలయ కమిటీ వారు అన్ని విధాలుగా అరేంజ్మెంట్స్ చేశారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో అన్న దాన కార్యక్రమంలో భక్తులందరూ పాల్గొన్నారు.శ్రీ భవాని మహాలింగేశ్వర స్వామి ఆలయంలో ఆలయ కమిటీ అధ్వర్యంలో సీతారాముల కల్యాణం మహోత్సవం భక్తులతో కళ్యాణమండపం నిండుగా జన సందోహంతో గ్రామ ప్రజలందరూ కలిసి శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగ అత్యంత వైభోగపేతంగా మహాదేవభట్ల ఆనంద్ కుమార్ శర్మ ప్రధాన అర్చకులు పండితుల వేదమంత్రాల తో శ్రీ సీతారాముల వారి కల్యాణాన్ని జరిపించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు ప్రజలు పాల్గొన్నారు.



### రామ నవమి రోజునే రాముని కళ్యాణం ఎందుకంటే?

శ్రీరామచంద్రమూర్తి చైత్ర శుద్ధ నవమి నాడు పునర్వసు నక్షత్రంలో అభిజిత్ ముహూర్తంలో జన్మించారు. ఆయన వివాహం ఉత్తర ఫల్గుణి నక్షత్రంలో యుక్త వైశాఖ శుద్ధ దశమి రోజున జరిగింది. అవతార పురుషులు జన్మించిన తిథి నాడే, ఆ నక్షత్రంలోనే వివాహం చేయాలనేది శాస్త్రాల నియమం. అందుకే శ్రీరామనవమి రోజున సీతారాముల కళ్యాణం చేస్తారు. కాగా సీతాసమేతంగా శ్రీరాముడి పట్టాభిషేకం ఇదే రోజున జరిగిందని పురాణాలు చెబుతున్నాయి.

**- మహాదేవభట్ల ఆనంద్ కుమార్ శర్మ ఆలయ అర్చకులు**











